శ్రీమతి కళ్ళేపల్లె వెంకటరమణమ్మ,
పత్రికాధిపురాలు.

Reg. No. M. 1587.

శ్రీ

# ఆంధ్రలక్ష్మి.

3 2-3

సంపుటము ౩. మాసపత్రిక. సంచిక ౬.



# రాజపోషకులు.

శ్రీ జనార్దనసాధి దివాన్ బక్షి మహాపాత్రులుంగారు, మాణిక్యాలరావు గారు.

శ్రీ నరబా కామేశ్వరరావు నాయుడు గారు

శ్రీ శ్రీ శ్రీ మహారాణీ సాహెబా వారు, తునిసంస్థానము

శ్రీ శ్రీ శ్రీ రాణీ కాకర్లపూడి అప్పలనరసాయమ్మ అమ్మగారు
రామచంద్రపురం

శ్రీమతి రాజశ్రీ పద్మనాభమ్మగారు, పిఠాపురం

# పోషకులు.

శ్రీమతి గాదె మాడిపడు రమ్మగారు
" గజవిల్లి సుభద్రమ్మగారు
" దిగుమర్తి రాజ్యలక్ష్మమ్మ గారు
" ఉన్నవ మహాలక్ష్మమ్మ గారు
" కొన్న అన్నపూర్ణమ్మ గారు
" వేముల చంద్రమతమ్మ గారు
" చతుర్వేదుల సుబ్బమాంబ గారు
మ. రా. రా. పుల్లెల వెంకట రమణయ్య పంతులు గారు
" వైశ్యరాజు సూరయ్యరాజు గారు
" వైశ్యరాజు వెంకట రత్నం రాజు గారు
" ఇందుపూడి నరసింహ శ్రేష్ఠి గారు
" ఆత్మకూరి బుచ్చయ్య శ్రేష్ఠి గారు
" ఆయుర్వేదరత్న బి. శ్యామసుందరరావు బదరు వారు.
" బెండాళం మృత్యుంజయ నాయుడు గారు
" ఇల్లిడి నారాయణ నాయుడు గారు

మ॥ రా॥ రా॥ కలపల కామోజీ నాయుడుగారు

" అప్పికట్ల ఱుంబనాథం పంతులుగారు

" వల్లి శివయ్యగారు

# సహాయులు.

శ్రీమతి వరహాగిరి వెంకటసుబ్బమ్మగారు

" మూర్తి సుబ్బలక్ష్మమ్మగారు

" ధర్మపురి కామాక్షమ్మగారు

" వాశం రామలింగయ్యగారు

" తాడిమేటి శేషగిరమ్మగారు

" శంభాన సీతాయమ్మగారు

" చిన్నర వెంకట సత్యనారాయణమ్మగారు

" కొల్లూరు సోదెమ్మగారు

" పులిపాకం వెంకటరమణమ్మగారు

" కాకలి వెంకటరత్నమ్మగారు

" శ్రీసంగమ్మగారు చాలా నోరోడు మున్సిపల్ కౌన్సిలు

" రావికంటి. సత్యనారాయణమ్మగారు

మ॥ రా॥ రా॥ మల్లుల గంగయ్యగారు

" పోచిరాజు రాజేశ్వరరావుగారు

" నూతి రామమూర్తిగారు

" శ్రీరాజా విక్రమదేవ వర్మగారు.

" కళ్ళేపల్లె రాజేశ్వరరావుగారు.

" మరుకట్ల శివరామయ్య భక్తగారు.

" ధవళ సూర్యనారాయణనాయుడుగారు.

" తాడికొండ లక్ష్మీనారాయణగారు.

" తిత్తి బలరామయ్య నాయుడుగారు.

" తిత్తి జానకిరామయ్య నాయుడుగారు.

॥ శెట్టి అప్పలస్వామినాయుడు గారు.

॥ మజుందారు శ్రీనివాసరావు పంతులు గారు.

॥ మోడేమి వెంకటస్వామినాయుడు గారు

---

# చందాదారులకు!

**ఉచితము!** **మంచి తరుణము!**

1921 వ సంవత్సరమునకు చందా చెల్లించిన క్రొత్త చందాదారులకు ఈ క్రిందిగ్రంథములలో 0-8-0 వెలగల ఏ గ్రంథములనైన ఉచితముగా నొసగబడును.

| | | |
|---|---|---|
| 1. | కాంచనమాల (నాటకము) | రు 0 8 0 |
| 2. | ఉషాపరిణయము (నాటకము) అచ్చులోనున్నది | 0 8 0 |
| 3. | రుక్మిణి (నవల) శ్రీయుత ఆకుండి వెంకటశాస్త్రిగారి విరచితము (అచ్చులోనున్నది) | 0 4 0 |
| 4 | కమల (చక్రనిబద్ధపద్యములు) | 0 2 0 |
| 5 | శ్రీ వరలక్ష్మీశతకము | 0 2 0 |
| 6. | ఏకాంతసేవ కీర్తనలు | 0 2 0 |
| 7. | మహాలక్ష్మి పూజాపాటలు (స్వరములతో) | 0 2 0 |
| 8. | ఆంధ్రలక్ష్మి 1 వ. సంపుటము. | 2 0 0 |
| 9. | ఆంధ్రలక్ష్మి 2 వ సంపుటము | 2 0 0 |

ఆంధ్రలక్ష్మి సంపుటములు చందాదారులకు సగము వెల:—

# ప్రకటన రేట్లు తగ్గింపబడినవి.

| | |
|---|---|
| నెలకు ఒకపుటకు:— | రు 1 8 0 |
| సం॥ డిటో | 15 0 0 |

ఈ తగ్గింపురేట్లు—ఒక సంవత్సరమునకు మాత్రమే

---

మానేజరు,— ఆంధ్రలక్ష్మి కార్యాలయము

పురిటి వారి వీధి బరంపురం (గంజాం జిల్లా)

## ఆంధ్రలక్ష్మీసంపుటములు

ఇందు రుక్మిణీ, వాసంతిక, సరళ మొదలగు నవలలు, నీతి మతసంఘ విషయములు శారదలేఖలు పతివ్రతలకథలు, వ్యాసములు, పద్యములు పాటలు మంగళహారతులు మొదలగునవి గలవు ఒక్కొక్క సంపుటమునందు 12 సంచికలును సుమారు 500 పుటలు ఉను గలవు కొద్దిసంపుటములు మాత్రమే గలవు. కావలయువారు త్వరపడవలెను. సంపుటము 1కి రు 2 0 0 లు ఆంధ్రలక్ష్మి చందాదారులకు సగము వెల పోస్టేజీ ప్రత్యేకము రెండుసంపుటములు ఒక్కసారి కొనినవారికి పోస్టుఖర్చులు యుచితము

## ఆంధ్రలక్ష్మీముద్రాక్షరశాల

ఇందు తెలుగు, ఇంగ్లీషు, ఓఢ్రము అను నీమూడుభాషలలో గ్రంథములు, పత్రికలు, నోటీసులు, కవర్లు, కార్డులు, శుభలేఖలు ముచ్చిలికాలు, రసీదులు, మొదలగు అచ్చుపనులెల్లను సులభముగు ధార్లకి తయారుచేసి సరియగు కాలమున కందజేయగలము. పనులు చౌకగాను, నాణ్యముగాను, త్వరగాను చేసి పంపబడును. వివరములకు వ్రాసి తెలుసుకొనుడు.

మానేజరు:— ఆంధ్రలక్ష్మీ ముద్రాక్షరశాల

కురవివారివీధి. బరంపురం (గంజాంజిల్లా)



## ప్రకటన.

జీతముపైనగాని కమీషను పద్ధతినిగాని ప్రతి జిల్లాయందును, చందాదారులను గూర్చి ఆంధ్రలక్ష్మి మాసపత్రికకు విశేషవ్యాప్తి యొనర్పగల నమ్మకమైనయేజంట్లు కావలెను వివరములు వలయువారు వ్రాసికొనవలెను

మేనేజరు—ఆంధ్రలక్ష్మీ కార్యస్థానము,

కురవివారివీధి బరంపురం (గంజాంజిల్లా.)

# శ్రీమతి కళ్లేపల్లి వెంకటరమణమ్మ.

పత్రికాధిపురాలు.

---

## విషయసూచిక.

1. ప్రార్థనము—శ్రీయుత కళ్లేపల్లి, శివరామశాస్త్రిగారు
2. ఆజ్ఞాత రూపిణి—శ్రీయుత, డి. ఎన్. శర్మగారు
3. పేదపేరటాలు—డిటో
4. సతీహితోపదేశము—శ్రీయుత వఝ్ఝుల వెంకటేశ్వరము గారు.
5. ఉదయలక్ష్మి—శేషాద్రి రమణకవులు (శతావధానులు)
6. పద్మనాయక విక్రమము—శ్రీయుత, గ॥ సూ॥ మూర్తిగారు
7. సరళ—ఒక బాలిక
8. శ్రీకృష్ణదండకము—కూచిమంచి తిమ్మకవి ప్రణీతము

---

## సాహితి.

నూతన సాహితీశక్తికలను వెదజల్లు మాసపత్రిక. చక్కని కథలను, సొగసయిన గీతములను, మంచిమంచికవులు, కర్తలు వ్రాయుచుందురు. సాహితి ప్రీతి భాండారమునందు భాషా సేవకుని గృహమునందును ఉండదగిన పత్రిక. బెజవాడశారదా భాండార ముద్రాలయమునందు వెలువడును.

సాహితీపత్రిక, బెజవాడ.

## నీలగిరి

ఇది నిజాంరాష్ట్రాంధ్ర జనాభివృద్ధికొరకు ప్రతివారమును షబనవీసు వెంకటరామనరసింహారావు పంతులుగారి సంపాదకత్వమున వెలువడుచున్నది. చందా సం॥ 1కి 4—8—0

మేనేజరు, నీలగిరిపత్రిక,— నల్లగొండ, (నైజాము)

**INDO JAPAN SHIPPING & TRADING Coy**

**SHIP OWNERS & STEAMSHIP AGENTS**

**63, SPARKS STREET, RANGOON**

# త్వరితముగ రాకపోకలు చేయు, అమె రికా వారి, స్టీమర్లు

## కేవు—ప్రయాణ సౌకర్యము.

రంగూనునకును చిటగాంగు అక్యాబు కలకత్తా మదరాసు మరియు కోరమండల కోస్టు పోర్టులకును యీకంపెనీవారి స్టీమరుల రాకపోకలును వర్తక వ్యాపారములును కొద్దిరోజులలో ప్రారంభించ బడును.

అన్ని స్టీమరులకును ఎలెక్ట్రికు దీపములు పంకాలు అమర్చబడినవి ఫస్టు, సెకండు క్లాసు గదులు డెక్కు ప్యాసెంజరులకు ప్రతి రేవు స్థలము పోవుటకును ప్రత్యేక యేర్పాటులు చేయబడినవి ఎక్కువ వివరములు యీదిగువ చిరునామావారు వలన తెలుసుకొనవచ్చును.

**ఇండో జపాన్ షిప్పింగు అండు ట్రేడింగు కంపెని వారి**

ఇండియా బర్మా ముఖ్యయేజంట్లు

**63 స్పార్కు వీధి, రంగూను.**

# శ్రీమతి కళ్లేపల్లె వెంకటరమణమ్మ

పత్రికాధిపురాలు.


## విషయసూచిక.


1. ప్రార్థనము—శ్రీయుత కళ్లేపల్లె, శివరామయ్యగారు
2. అజ్ఞాత రూపిణి—శ్రీయుత, డి. ఎస్. శర్మగారు
3. వేదప్రేరటాలు—డిటో
4. సతీహితోపదేశము—శ్రీయుత వఝ్ఝుల వెంకటేశ్వరముగారు.
5. ఉదయలక్ష్మి—శేషాద్రి రమణకవులు (శతావధానులు)
6. పద్మనాయక విక్రమము—శ్రీయుత, గ॥ సూ॥ మూర్తిగారు
7. సరళ—ఒక బాలిక
8. శ్రీకృష్ణదండకము—కూచిమంచి తిమ్మకవి ప్రణీతము



## సాహితి.


నూతన సాహితీశక్తికలను వెదజల్లు మాసపత్రిక. చక్కని కథలను, సొగసయిన గీతములను, మంచిమంచికవులు, కర్తలు వ్రాయుచుందురు. సాహితి ప్రతి భాండారమునందు భాషా సేవకుని గృహమునందును ఉండదగిన పత్రిక. బెజవాడశారదా భాండార ముద్రాలయమునందు వెలువడును.

సాహితీపత్రిక, బెజవాడ.

## నీలగిరి

ఇది నిజాంరాష్ట్రాంధ్ర జనాభివృద్ధికొరకు ప్రతివారమును షబనుకీ వెంకటరామసింహరావు పంతులుగారి సంపాదకత్వమున వెలువడుచున్నది. చందా సం॥ 1కి 4—8—0

మేనేజరు, నీలగిరిపత్రిక,— నల్లగొండ, (నైజాము)



# ఆంధ్రలక్ష్మి.

శా॥ శ్రీ రమ్యాంబ గుణాంగ్ల దేశ మహిళా * శ్రేణీకళోద్భాసమై
నారీలోక మనోగతాంధ తమసా * జ్ఞానార్క విజ్ఞానమై
ధీరోదార వివేకముఖ్య సుగుణా * ధేయంబునై యింపు సొం
పారన్ వర్ధిలి "ఆంధ్రలక్ష్మి" మహిమా ఆచంద్ర తారార్కమున్.


సంపుటం 3. } బరంపురం, గంజాంజిల్లా. జనవరి మార్చి 1921 { సంచిక 23.


## ప్రార్థనము.

శా॥ శ్రీవిశ్వాత్మ మదీయ నేత్ర గతిబా * సిత్వేషము ల్గానునే
డేపారం ల్జనియెడ దాచిరో జగం * బేలీల సృష్టింతునం
చావాగీశుమకేని మోహ్వరిప్రు * శిక్షా మత్తతన్ శ్రీహయ
గ్రీవా కారత నేలినట్టి హరి మాకిచ్చున్ మహాద్భాగ్యముల్

చ॥ సిరియును రత్నగర్భయును చెల్వలు కాంచన గర్భదాత్మజుం
డురగ లశేష శయ్యవి హంగోత్తము డేతురగంబు స్వర్ణభూ
ధరశిఖరమ్ము గేహము సుధాంశుడు ముద్దుమరంది యంపునే
శరధు సంతరింతురా హరికృపన్ సముజాచి యశంబొప్ప సూర్పగాపురన్

# అజ్ఞాత రూపిణి! (ఎవరో?)

డి. యస్. శర్మ.

---

ద్విపద॥

1 గెండు మీాలను బోలి కమలాల నేలి
నిండు కనికరంపు నిలయంబు కాచు

2 మెల్లని! చూపుల మేటిదై యొప్ప
చల్లని కన్నుల సౌందర్య మీాను

3 లేఁత చందురు సొగసు లీనంబు చేయు
పూఁత బంగరు చాయ పొంగారి కాయు

4 మోము చక్కఁదనాన మురిసెడుదాన!
నామధేయంబేమొ నాతోను జెపుమ!

5 జఘనము మీాకనిపెల్చు సన్నని మోఁత
లయతాళ గతుల నిర్లక్ష్యంబుచేసి

6 మ్రోఁగించు చున్నావు భూభోంతరము
లూఁగునట్టుల నీవు నట్టూఁతలూఁగి.

7 లోకదాస్యము మాన్ప లోలోననుండి
శక్తి ఫలియించు శ్రీదేవివీవే?

8 భువనైక మాతవా! బొంకక చెప్పు!
పవురు గాజులునివ్వ జడివాన కురియు

9 నిర్మల హృదయంపు నెఱజాణవేమొ!
కర్మల బరువును గడదేర్ప వమ్మ!

10 కనపడి బాగుగా గనపడ దమ్మ
మినుకు మినుకుమని మెఱయునీ మోము
11 ఎఱకంటి చూడ్కుల నెగిరింతువేల?
నెఱకంటని (క (జూడ నీకౌను దేవి
12 అజ్ఞాత రూపిణీ! హర్షాంబుధరమ!
తజ్ఞుండ నాయందు దయ యుంచు తల్లి!

---

# పేద పేరంటాలు

డి. యస్. శర్మ

1 పసుపు సిగ్గులు దాఁగిలి పడుచు ముఖము
నందు దృశ్య మదృశ్య మ్మెయమర, నొసట
బొట్టెఁ డెఱ్ఱని కుంకుమ బొట్టు కొలఁది
దూరము నకగపడ, లేఁత బారియున్న
2 యరఁటి మోని నొకించుక యాతపమున
నెండు విధముగ ముఖకళ యిగిరిపోవ
నీరు (దావిన గనబడు తీరు బెనుచు
కఱుచ కంఠంబు పోలు పొంద గుట్టువడిన
3 పగలు మాసినచీర పరసందుగాను
పైటగీలించి పాదముల్ పఱకు! దేవా

రక్షపోలిక లత్తుక రసము చరణ
యుగ్మమందు నిగారింప, యోగ్యమైన
4 నడక యందంబు జిత్రించి పుడమి నెట్టి
చప్పుడై నను లేకుండ, సరస బల్క-
రించు ముత్తైదువులను హాసించి పల్క-
చతుర భాషల, దనదగు చంకబిడ్డ
5 నెత్తుకొని, యత్తవారింటి యింపు చూపు
లీను కన్నుల కలిమితో నెట్టిక్రూర
హృదయ పాషాణ ముగరించి, కృత్రిమంపు
ద్రోవ బడక, యంబేదల తోడు జేసి
6 కొంచు, ధనవంతు లంగని కుందిపోక,
తనయు లంతిక లిమికి సంతసము నొంది
అవిటి చెవిటి వారల యాకటి రొద!
లింపు గావిని, దమ్మిడీ లేనివారి
7 చేతు లందతి జాజ్రితం జేసి యిచ్చి,
అనదలిరువా గొసంగెను నట్టిదీవ
నలను తలనిడు కొని, గుణ నమ్రభావ
మునను, ఘోషిల్లు మార్గమున్ బొడుచు కొనుచు
8 జనక యొకయోర మెల్లన సాగుచుండె
విభుని దలంచుచు నొకపేద పేరటాల్లు

# సతీ హితోపదేశము.

[వెనుకటి తరువాయి]

మానవతీ మాహాత్మ్యంబు మహిని జెప్పఁ
నిజ పతివ్రతా మహిమచే నిఖిల జగము
జేతఁ బొందుచుఁ గొనవలె జాతిమిన్న
పరమ దైవతంబుగ మెచ్చఁ బతియె గాన
శ్రీ వసిష్ఠాది మునుల రంజింపఁ దలయు
నఖిల సాధ్వీత్వము లద్భుతో మాదకలరు
నిఖిల లోకంబులం గీర్తి నిలుప వలయు

గీ. వ్ర దేవ వేలింక నే దెలుప దగుమి?
యిన్ని లక్షణంబుల సొప్పు సన్నుతాస్య
యన్న దీక్షాముఁ బూనఁ దగ్గదీ ధరిత్రి
సాకటంబున జేసియే నాఁడు సుతుఁడు
అట్టి శాంతి లభియించు నా యప్పుడే వేఁడ్డి
యాడుదగు కట్టు మెచ్చి మహాత్మ! యిట్లు
బ్రహ్మచర్య మూనితి నందు బాలిక విటుల
శ్రీకరుఁడు విష్ణుశర్మ గాంచి వచియించె.

## సుగుణవతీ విష్ణుశర్మల సందర్శనము.

వి. మ. నామాట యీరీతి విష్ణుశర్మ
నీవు కోరిన యట్టి తన్వీలలామ
లలనలో లేకపోయిరే? యరసి చూడ
నంత నీచత్వ మందెనే యతుఁడె జగము
కోరుచెను ప్రయత్నముం బావరించఁగాదె
యట్టి కాంతాలలామంబు నరసి పెండ్లి
చేసికొను నాపదేసి దెబ్బ యిదు వాడే

ఆంధ్రప్రశస్తి

సుగుణావతి యనఁగా నొక సుగుణ సౌజన్య
ధామ మైనట్టి చిన్నది లక్ష్మివోలి గలిగి
యుండె నా వని నాయన లోకులకు సుఖము నొసఁగి.

బాలకయంది, సుగుణావతి తాను నాటి నాటి సత్య
శ్రీకము గ్రహించెడిది పటులు బహుళ విద్య
శక్తి బోధించుచు కొనుచు నిజ సత్యమం బనెడు
జనము పంతోష మొదవ శ్రీ యశము చారము.

సుగుణావతి యెంత బాల్యముండి యా సుగుణము
జయప్రశంసము చే నిజ్జాయ మొదవు పాపల
విద్య మేంపటు నాడి సల్లాపడి వచ్చు
నరిబు లర్పించి లోకకు జగము నంతో
నామె శీలము సౌభాగ్యము నాని సద్వ
శక్తి యా సుగుణావనీ యా సన్నుతోంగి
సుగుణావతి కు తానొలు చెన్నుగ నటించె
జిత్తమున దంచుము సుండ శ్రేశ్రొంది
సుగుణావతి దివ్య సద్గుణశక్తి గని పలికె

ఆహా యెమూర్తి యీ పతుమతి జెలికాడు
సుగుణావతి బాగ బరగు నీ సుమతి చేవు
నీవు కోరిన లక్ష్మి శ్రీ వెలుంగు
నీ నడత నీవు నీ కొలదయు నీ మహిమ కీర్తి
దప్ప మరి సాటియొకటి భూతలమునందు
గావున బుధులొ శుభస్య శీఘ్రమ్మనంగ
బుట్టుట జ్యోతి నీకు సుదూవహ కార్య
మీ మె విడి యింక నేను జేయింతు ననిన
జ్ఞానతీమతి పరలక్ష్మణాత్మి జాచి

## సతీహితో దేవము

తనపు సామెయు తగవంబు దంచి గ్రక్క
కృత్య శ్రేయము గని యా సరసి నగవు,
సము సౌ నిన సేవకులు నట కొప్ప కేలు మిక్కి
చేసి జాబాటు లనగ విప్రుడు నవ
సేవ కోరి నాశ్రయించెనంగ
నీవని యూకనమ్ము నే నీవాహ్యం
చూడ నెంచితి నీమాట నతిశయించి
యింక నీవిహారము బాగ చెల్ల నీదె
యంగు వదిలించిన విప్రబాహ్యణాగ్రహము
తనను కోర్కె సిద్ధించినందుకు మిగుల
కృతి పడయుమన సంతసంబు నొందె.

### సాయంకాల వర్ణనము

అగసెలో పల నిండుగ్రహము మెఱుగు నంచె
బూవి పెంబున గల నక్షత్రరాశి నద
వరలు సాహిత్య శ్రీనాథ జగత్తుపూర్ణ
జాపగా నజతీర సమీప మునకు
నరు మందెం స్వర్గ గాని యొల్ల
శ్రీకరుని కర్త సెంపు వీచిగాని విష్ణు
కర్త్రయుం బోయు సాగరాన్ని సముచి మహాత్మ్యం.
పంపి కోరిన యాత్రని పడవంగ
సెంద బోసిన కుంకుమం జేసియా యానగ
సురుపుగా దోమ రాగి పళ్ళెము సరంగ
మర్త్యలాకృతి గల గగ్గ పతక మనగ
విప్రముఖ్యుండు గాంగ మట్టి చేయుచుండె
నిజ కరము లబ్ధివీధి గన్పించుచుండె

కనక బింబంబు క్రమముగా వెలుఁగుచుండ
దట్టమైయున్న నాకాది ధరణి జనుల
వర్ణముల సందడించుండి బహు విధముల
చిత్రి చిత్రంబు లగుచును జెలఁగఁబట్టి
రంగులంగూర్చి మిగుల దీప్తకాంబు లనఁగ
బరఁగు కిరణముల్ వచ్చుచు బర్వుచుండ
యాతపంబు ధరిత్రిపై నలరఁజేయ
జూడ జూడఁగ నెంతయు సొంపు మీఱ
నీడ లధిక దీప్తకాంబులై నెగడుచుండ
బశ్చిమాద్రికి మెల్లగా భానుఁడేగ.

పచ్చికబయళ్లపై నుండి పశుచయంబు
శాలలకు మెల్లమెల్లగా జనుచు నుండె
వాని వెంబడి యదుకుల బాలకులును
సొంపుమీఱ బిల్లనగ్రోవు లూఁదుకొనుచు
బోవుచుండిరి యిండ్లకు మోదమలర
వరుసలం దీర్చి గూండ్లకు బక్షిగణము
లాకసంబున నెగురుచు నరుగుచుండె

అంత నింపక చీకటు లలముకొనియె
నెవరి యిండ్లకు వారెల్ల నేగినారు
స్వప్రభా తారకాకష్ట సమితి గాఢ
తామసిం దరూ కామిదం దగల జేయ
నంబరోన్న తాసనమెక్కి యరుగుదెంచు
రాజరాజన రాజితె రాజు మిపుల
తోయజములం హేమములం వాడె సుఖకరిపు
బ్రమద మొందుచు వికసించె గుముద వితతి

సశేషము.

ఉ॥ చిక్కినమేనితో మిగుల శీర్ణమునొందిన చిత్తవృత్తితో
జిక్కటి శేముషీదీప్తి వెతజెందుచు నుండె వెళ ధర్మహా
ల్పెక్కడనేని గన్పడిన సద్వ్యసనమ్మును తేటపర్చుచే
జక్కనొనర్చి దేశహిత చర్యల నామె వదించు భర్తతోన్.

తే.గీ। మేను శుష్కించి దుర్బలంబైన కొలది
జానకీబాయి కుత్సాహ శక్తి హెచ్చె
వాడినకొలంది క్రొందావి వచ్చుచుంట
కుసుమ రాజంబులకు నైజగుణము గాదె!

సీ॥ సంస్కరణం బెంత సలుపుట యుక్తమో
యంతమాత్రమునకే యనుమతించు
బగనితో నేరీతి బలుకుట యుక్తమో
యతికట్టుడు మాట లాడబోను
భర్త శుశ్రూషకు బరిమితి యెంతయో
యంతకు మెఱుగెట్టు లాచరించు
దీనుల నేరీతి దిలకింప వలయునో
యంతకంటెను గూర్మి నరయుచుండు

తే.గీ॥ హైందవాచార ధర్మ కర్మానుకూల
మెంతవఱకు స్వాతంత్ర్యము నిచ్చగించు
నంతకంటె స్వధర్మంబు లాచరించు
పాప మెఱుగదు జానకీబాయి సాధ్వి.

చం॥ వినగ    సకు వేంకటరామ స్వ

యనువున సచ్చరించిన సుశీలాంగన జానకిబాయి యట్టులే
తనువును నింతి కష్టము పతి సల్పినయంతు నతండు సన్యసించగా
ననుకూలభాగ్యమంతయుదలదాల్పును గార్యభరంబు పూనగన్.

తే॥గీ॥ పాపమన్నను నెంతటి భయము కలదొ
యంతియు భయంబు దయ్యంబు లనిన జెందు
ప్రకృతి శాస్త్రంబు నెరిగియు భయవశంబున
కడుపు కోతెల్ల దీక్షలు జాగరణములన్.

అనురాగంబున భర్తతో జెలిమి చేయంజేయు గొన్నాళ్ళకా
వనితారత్నము నాయకాభిలషిత వ్యాసంగముల్ నిర్వహిం
పనువుద్యోగ్యత లేకయే దాలకొనెన్ బ్రాహ్మేశ్వర్యార్థాగమున్
దనరన్ గైకొని భాసిలెన్ భ్రమరకీటన్యాయ మొప్పారగన్

తే॥గీ॥ కంచుకూరికయుండు లోకజ్ఞమాళి
ఘనుడు వీరేశలింగము కవివరుండు
పరము జేరిన దినమున భర్తతోడ
వనిత తీర్పణమిడి యుపవాస ముండు.

సంతానము లేదని కొం
తంతయు బుత్రులచింత రగులఁగొలువ నా
యింతి యిహలోకయాత్రను
రంతి శ్రమతోడ గడుప నారంభించెన్

ఉ॥ పిల్లలు లేని చింత మదిబెట్టుకొనన్ ఫలమేమి యూరకన్
సల్లలితాంతరంగమగు జానకిబాయి సదా ప్రబోధనన్
జల్లని జేరఁబిల్చి తనసంపద పంచి బోవ వారికిన్
గొల్లలుగాఁగ వాంఛితము గూర్చు మనంబు ననేకభంగులన్

సీ॥ సకల వస్తువులని మగనితో మాటాడి
పుట్టింటి గాలంబు బుచ్చబోదు
అవసరంబైనచో సంగతంబే గాని
తల వాకిలయినను దాటిపోదు
గౌరవజీవన కాంక్షమాత్రమె గాని
యైశ్వర్యములపయి నాశలేదు
తనకున్నయంతలో త్యాగమే గాని ప
రార్థ సంగ్రహవాంఛ యనఁగ రాదు

తే॥ విమల సాధ్వీత్వమును దయాపతిగుణములు
భూషణములయి యుంటగా బోలు నితర
వస్త్రభూషణములకయి వాంఛ యుడదు
జానకీబాయి కేసతి సాటివచ్చు.

మ॥ శిధిలంబై పసియున్న జీర్ణగృహమున్ జీర్ణించి జీర్ణస్థితిన్
మది కోనారసి భర్త్రదైన్యము నడంపంగోరి యూనాథ్యభా
స్వదమూచాంమశీ కద బక భూషా వాణిశయున్ సమ్మగా
సుదయొ [illegible]

తే.గీ॥ అన్యగా వర్తిలుఁ గథానాయికవ
పరఁ నిర్వాణమునకు భూషణము లాఁగె
జానకీబాయి చూపిన చాగమునని
తెనరె నొకదివ్య భవనమా దంపతులకు.

తే.గీ. భర్తనుత్సాహబంచి యా పరమసాధ్వి
నీలగిరి యందు పతితోక నిర్వహించి
నిరుపమంబైన దినము నిశ్చయించె
నదియె జానకీబాయికి యంత్యదినము.

ఉ॥ అన్యమమైన యౌవనము నంతయు దుస్తరకష్టజుష్టమై
ధన్యము సోమత్క నిపి తానిమిదాయు సహోదరిన్ దయా
భావ్య గాంచిన ఘనుని బాలవితంతువివాహదీక్ష క
ర్తవ్యమటంచు దేవి సతంబును జానకీబాయి వందనున్.

కం॥ సాహసమైన వితంతూ
ద్వాహము సోదరికి జరుప దలచును బతి ను
త్సాహించు మదము నిత్యాని
ష్మైహిక ధర్మము బట్టుచు నబల తలంపున్

కం॥ సతులకు విజ్ఞానంబే
పతమున వ్యాపకము జేయు వీలగునో తత
ద్గతులననుసరించి త. జీ
వితము పవిత్రము జేయ [illegible]

సీ॥ కన్నబిడ్డలకంటె గారాబమున జూచు
పరిచారకుల కన్న పాపమొసగు
బెట్టిపోతలయందు బేదబాదరయెడ
కన్నతల్లివితాన గనికరించు
బతిముందు తనకు జీవితము పూర్తియొనర్ప
నిష్టదైవంబుల కెల్ల (మొక్కు-
భర్తజాసౌఖ్యమునకై ప్రాణంబులను వీడ
నవసరంబైనచో నభిలషించు

తే॥గీ॥ నాథుసుద్బోధనంబు నొనర్పకున్న
భర్తృహిత కార్యముల నగపాలు దీర్చు
ఛాయవలె నుండునేగాని శ్రమలయందు
బతిని వీడదు జానకీబాయి సాధ్వి.

కం॥ సంతానము లేదనియెడి
చింతయు బుత్రశోకాల గలసి చెలువమనంబున్
సంతత సంతాప పరి
(శ్రాంతము గావింపసాగె సర్వవిధములన్.

తే॥గీ॥ భాగవతమైన యనురాగ బంధనంబు
కామితంబుల నన్నింటి గట్టివేయ
బుట్టినిలు చూచివచ్చి యా పూజ్యచరిత
చింతయును వ్యాధి పెనగ కృశింపసాగె.

చం॥ తనువుకృశించుచున్న నిజ వార్ధ్యము తప్పగునున్న భావపై
కనికరముస్ దొలంగక యొకానొక వో నిజగర్భకసాహసం
బను కృతిగోన గుర్తునిచి యూవలజూడ నశక్యయాటచే
దినములు బుచ్చగాదొడగె దెల్గన నాయుమ కాంతపీతియో

తే.గీ॥ అటిపోయెను దివ్వెను హాంధకారం
బంధురంబగ్యె భూనభః పాగణంబు
నత్తియును దైలమునగల వ్రిమిద వత్తి
మున్నదదియేమి ముందుకా నున యునవొ.

# ఉదయలక్ష్మి.

—:0:—

గీ॥ కువలయామోద గరిమచేఁ గొమరు మిగిలి
సంతతాహ్లాదలీల మృగాంకు శాంతిపఱచి
విశ్వమోహన కాంతిపో వెలిఁదివాఁగి
సృష్టిఁగాలినమ్యోఁ జంద్రికాబింబము.

తే॥గీ॥ పల్లవంబులచేఁ బుష్పపటలిచేత
బంధురామోదగరిమచేఁ బన్నికేళ్ల
ఫలముల నొసంగఁగల శుభ వనరమందుఁ
దీఁగయిహలోక యాత్రలఁ దీర్చికొనిరొ

తే॥గీ॥ తావిచే మార్దవంబుచేఁ దళుకులీను
సహజ సుకుమార సౌందర్యసమితిచేత
భువన మోహనమగు తమ్మి పూవుకన్న
ఉదయలక్ష్మి శిరంబున నుండిరాలె.

తే॥గీ॥ అర్ధభువనాంతరస్థమౌ సంధ్యకౌర
పంక్తరి పఁగజేయిర క్ష్మోయురంబు
గాఢ గంభీరమగు విశ్వగర్భమందుఁ
గనులు మిఱుమిట్లు గొలుపుమఁ గలసిపోవు.

తే.గీ॥ చివురు పొత్తులంగోలల సేదదీరి
దట్టముగ నుంచు పన్నిటం దానమాడి
తీగ డోలికపైనమి దీనమూగి
యులుకు లేమొగ్గ శిశువు తనంతరాలె.

చ॥ భువన విమోహన బహు నభోమణి కుసుమ కంబుఁ జేరె,భు
భవనము సుగంధ శోభ విభవంబులు నుటపైచె మేఘముల్
దనవహనానుకారి సము దాభయుంకిని చంచలాచ్ఛవి
స్ఫురితము లయ్యె దిక్కులను శాంతసమీరము వీచెనారెకన్

తే.గీ॥ ధ్యానమున నున్న నొక తేజ తలిరు దీగ
నవశముగనుండె సాయంతనంబు వత్తు
ఉదయమున రాగ రేఖ లభ్యుదయమందు
సమయమున వాడి వత్తయి కములిపోయె.

ఉ॥ మేలిమి బంగరంగరగి మెత్తినకైనడి పచ్చనన్ని చే
ప్రిలలరించు ధ్యానములు చింతిలురీతిగ నంధకార కా
కోలి ఘనాఘన ధ్యుతు లకుం బదమై కనిపించె గాకముల్
పాళెము గట్టి భావి దురవస్థల వాకొనునట్లు వందరెన్.

తే.గీ॥ ప్రకృతియంతయు స్తబ్ధభావంబు నొందె
దృశ్యములయందు దొల్లిటి తెలివి తొలగె
సిరులటించుచునున్న మందరమొకండు
శమనున కొసంగుచుండె సుస్వాగతంబు

సశేషము

# పద్మనాయక విక్రమము.

—:O:—

శ్రీయుత గన్నవరపు సూర్యనారాయణమూర్తి గారు.

ఈ నాటకము బాల్యమునందే భాగవతముల స్మరించు శ్రీ గన్నవరపు గారిచే రచింపబడినది. ఇందలి కథ చారిత్రిక యథార్థము. ఈతఁడు పదునాఱేండ్ల ప్రాయముననే నాటకములు రచించినట్లు సూత్రధారునిచే పలికించుట గాక, తాను పలికించిన "పద్మనాయక విక్రమము" నాటకము కన్న ముందే శ్రీరామ విజయ నాటకమును తాను వ్రాసితినని యీ గ్రంధము చెప్పుచున్నదో యందుచే తెలియఁజేసిన సంగతి చెప్పవలయు. గ్రంధమిది గ్రంథమున నాందిలోఁదు, "శ్రీ రాజ్యము" రూపక మను కథాప్రసంగము వైపున గమనించి గ్రంథకర్తచే రచింపఁబడిన పద్మనాయక విక్రమము నాటక మారలాపించింపఁ గలిగియుఁ జెప్పఁగవ్వారు" అని సూత్రధారునిచే గ్రంథకర్త చెప్పించుటచేతను నీ కాలము నెట్టివాడో యూహింప నవకాశము కలదు. తెలిసికొనుటకు ముందు "గ్రంధకర్త యభిప్రాయ మిట్టి దున్నది" అని వ్రాయఁబడిన ఈ క్రింది పద్యమున నాంది యభిప్రాయము కనిపించుచున్నది. కావున నద్దాని ముందుకనుగొనవలెను.

చం॥ జలజల పూర్ణ వృత్తముల చిప్పిలఁ జొప్పడ ముద్దులొల్కఁ గన్
బలుకులు గూర్చి కావ్యమును గద్యము చేసిన బాలుఁ డెవ్వఁ డా
వలసిన సంస్కృతంబు చదువఁగను దివ్యము పోచుకట్టము
అల్కలవడి యుండు పాడిపలుకు కోరుచుండగ జెంతవానికిన్

పై విధముగ నుండుటచే గ్రంథకర్త యభిప్రాయము కాదు యగుఁ గాని, ఏను పదమునకే మరల మిగుల జూచినట్లుఁ గాక పదునాఱుండఁగాఁడ చూచినదే చూచునటుల యున్నా! కావ్యకర్త లెందరో పై విధముగ చూచినను గ్రంధకర్త తెలియఁజేసిన బాలుఁడను ఇంత రూపకమున కనుకూలముగ వైపు గమనించి విచారించిన నిదియొక చిన్నవయసు కాని మరి యేదో కాదు చూతము. ఈ విషయమై యీ క్రింది పద్యమును చూచి విచారింపవలెను:

సీ॥ కలకలజకోరద సంకలితక్షత్ర స్వర్గశా
పలితమ్ముం బోలు సుస్వాంతములను
కర్ణకఠోరంబుగా సురాగయుక్త మది
గావించుచుండు కోకిల పలాంది
(పైపాదములను గ్రంథకర్తగారు శ్రేష్ఠమైన అర్థము తెలియఁజేసిన భాగమున)
కళలచే వికసిల్లు జ్ఞానచంద్రికలన
జ్ఞాన తమో వినాశనము చేసి
మంచిబిడ్డల నేర్పరించు విద్యాధికచే
మాంసల భోగ్యగర్వ మణఁగురించి
గీ॥ జనుల భావంబుఁ శాస్త్ర మనుసరించి
ప్రహరి క్షితి రచనా సమర్థ్యసిద్ధి నైన
నాటకము గాంచవలయు నానంద మొంద
వలయు నాంధ్రదేశీయ విద్వాంసులార!

పైపద్యములోని కల్పన శ్లేషరూపకమున కొంతవరకు ఇమిడియున్నదో గ్రంథకర్తగారు చెప్పవలెను? ఇదిగాక, "పలితమ్ముం బోలు సుస్వాంతములను" అన్నట్టు సుస్వాంతము 'విద్వాంసులారా!' అని సంబోధించుటచే బహువచన మేమి! ఇంక ఉపమానోపమేయముల గురించి యాలోచించి చూ నీ క్రింది పద్యమునుబట్టి పరిశీలించవలసినదేనా!

గీ॥ భ్రమకలఁబట్టు నగ్ని హోత్రంబు వెలిఁగి
భ్రమరలం గాల్చ చందంబు రాజగరుల
మాదికం బట్టి రగిలిన కోపవహ్ని
పగ యణంగుచుండిన రాజకరులఁ గాల్చు,

పైపద్యమున ఉపమానము పూర్ణము గనున్నదని గ్రంథకర్తగారు చెప్పలేదా? ఇట్టి అప్రస్తుతములు దోషములు కావా?

గీ॥ ... రేఁక కల
ధర్మిధర్మలు పోరాడ దగదు మాకు—

చం॥ ... ... రేఁకరేక మరుధాధిపులెత్తిరి బోయ మన్నవే
వైవిధ్యముగ నెన్ని పాదముల్ పాడినవాఁడే పాడుచుండుట!

మ॥ చెలిమిన్ గోరిన వామనుండు కెలనన్ చేమోడ్పులన్ మ్రొక్కినన్—'

చేమోడ్పులతోఁ గాక కాళ్లమోడ్పులతోఁ గూడా మ్రొక్కుతుంటా యా! లేక 'చేమోడ్పు' అను పదము ప్రాతిస్థానము లించి పెట్టఁబడినదా!

గీ॥ కాల్పనే వాదు దండాలకంటె బలిమి.

ఇచ్చట 'దండాలకంటె' అనుటకు మిగ్యాసీకన్న రెండుచండాల కొకటె కండ యున్నదని తెలిపిస్తారా? లేక విభక్తిదోషమని ఒప్పుకుంటారా?

సీ॥ ... ... ...

పోకు నష్టము —'

యుద్ధంబు కీడని యూహించు ...

పై రెండు పదములకు వేరువేరు భావములున్నాయా! లేక ఏకవిధముగ పాడినపాటే పాడితిమంటారా!

1. గీ॥ తాండ్రపాపయ్య బెబ్బులి గాండ్రుమనుచు
వెండ్రముగ కినుకఁ జూపక దీండ్రముగను—'

2. గీ॥ తెంకిరిం బోలి కొండల యెక్కినక్కి
కుల్ల యుద్ధంబునకు రమ్మ యల్ల నరచి.

పై పద్యపాదములయం దెంతి మృదుత్వము గలదో గ్రంథకర్తగారు తెలియఁజేసిన బాగుండును.

మ॥ ... రాజహంసలకు శంపామాలికా తుల్యమై—'

మ॥ ... పయోధరోజ్వలిత శంపామాలికా తుల్యమై—'

ఎన్నిసార్లీ శంపామాలికా ప్రయోగము!

తాండ్రపాపయ్యకి యెండ్రపీతలాగ
ఈండ్రించి పీండ్రించి తాండ్ర సేస్తామ్
మిర్యాలనీళ్లన్న మీసాము తీయంగి
మాసాములోపల మాయామ్ సేస్తామ్—'

ఇవి హైదరజంగాడిన ముద్దుమాటలు. ఇందు పాత్రౌచిత్య మెంత కలదో గ్రంథకర్త గారు తెలిపిన నా సందేహము విడగొట్టినవారగుదురు!

1 సీ. తాళవృక్షపుకొమ్మ కనకకలశంబు రంజిల్లఁగా—

అనఁగా తాటిచెట్టుకొన కలశరూపముగనున్న గంటకుగల ధ్వనించునని యా యర్థము! అట్టియుపమాన మెంతవఱకు సరిపోయినది!

2. ఒక్క తుపాకికి మిక్కిలి చైతన్యంబు

భగ్గుభగ్గున మండి భోగ్గు గాక—'

ఒక్క తుపాకిలో నే చైతన్యముండగా భోగ్గగుటా! అట్లయిన నే జాతి [illegible] గోత్రమును శిష్యులో వలసినదే కాఁబోలు!

గీ. శ్లోకక్రాంతి కరివారికి మెప్పునిచ్చి

కొనను సాష్టాంగ మెలఁ జేసికొనిరి సుకవి—'

“కొనకు, సుకవు” ఈ రెండు పదములకు ఒకటే అర్థమని తోఁచును! గ్రంథకర్తగారికి తెలిసినది గాదు కాఁబోలు!

ఉ. ఉప్పును బంచదారయును నొక్కవిధంబున గంటికిన్ భ్రమన్

గప్పిన యట్లు—

ఉప్పున్ను పంచదారయున్ను రూపమున గొంతవఱకు సరిసమముగ నుండును గాని, కంటికి తోఁచునని భ్రమగొల్పునంత సమానరూపముగ నున్నట్లు గ్రంథకర్తగారు భ్రమపడిరి కాఁబోలు! దీనికేమి,

ఉ. చెప్పకయున్న చెప్పినదెక టున్ గ్రహియించు బుద్ధి నిజ

[illegible] వృత్తిగా [illegible] దే?

పై పద్యపాదములబట్టి కవిత్వలమాలకు శ్రోతృగణములు యేర్పఱచ [illegible]!

శా. ... ... సరిని కరాళంబు ధ్వంసంబుగన్

కంకతర్రానపదము భూమిమీదగాక ఆకాశముమీద కూడా జరుగుటా [illegible] అంటూ [illegible] లేక ‘భువినీ’ అను పదము పద్యప్రాణ్ణమునకు [illegible]!

గీ. ... ... చాలు టూని

యేగిన బట్టు మానకను [illegible]?

వరిత్రము కాలుబాటుచేసిన నిబంధనలకో జరుగవలసినది కలదు. ఏంత మాత్ర మురేమో చెప్పవలసి యున్నది.

ఉ॥ సం॥ పారము పాఱంగంతమిచ్చి చాల ప్రసిద్ధి—'

పైమాట నాయకుడు వాడినదనుకొనవలెనా! దీనికి స్వభావోక్తి యనవలదు అంటారా! నాయకుడీ క్రిందివిధమున విచారింపవచ్చునా! ధీరోదాత్తుని లక్షణమీ క్రిందిపద్యమునందెంతవరకు గలదో పరిశీలించిన సంతసించెదము.

గీ॥ పట్టుమని నాల్గువత్సరంబులైన
గాపురము జేసి యెఱుగవు కన్నతండ్రి
దైవికం బిట్టిదని యెంచి తలపవైతి
మునకు ప్రాప్తించె సంఘాత మేగి మరట!

పై విధముగ నాయకుడగు రంగారావు గారిని పరితపించుటకన్న హీనము గా అడుగడుగునకు జేసిన గ్రంథకర్త రచనాచమత్కృతి ఎల్లరు సంతసింప వలసినదే!

గీ॥ ... ... వృద్ధిక్షయ ములకు భగవంతుడె, కారణంబు—'

మీద చెప్పబడిన మాటవలన గ్రంథకర్తకు స్వానుభవమేమియు లేదని తోచుచున్నది. కానిచో గర్భాధీనమగు ప్రాణికోటి వృద్ధిక్షయముల కు భగవంతుడెట్లు కారణమగును?

ము॥ ... ... సంగ్రామంబు గావింపగా బయలుదేరించిరి—,

యూరుపుదండుల మహాప్రాతః యూరోపియనులందరు యోధులై తమతమ రాష్ట్రము లగు విదేశములో నాయకుడు విధముగా మాటలాడు చున్నట్లు 'సంగ్రామంబు గావింపగా బయలుదేరిరి' అనుట విచిత్రమైన సంగతి కాదంటారా గ్రంథకర్త గారూ!

మిసేలాన్ మహాప్రస్థాన్ ... ... వెడ్డెటోరా నాన్, ... ... మిసేలాన్ ... ...

మహారాజా: మహాప్రస్థానం మహాపద్మ మహారాజ కల్పతరం అయినా నాడు వీరిలో ఎవ్వరు వ్రాసినారో తెలుసును?

ఇట్టి తెలివి తక్కువ మాటలు వ్రాసిన గ్రంథకర్త గారెంత ధన్యులో పాఠకసోదరులే ఆలోచింపుదురు గాక! పోనీ వీటికేమి గాని, "ఎవ్వఁడు ఘట్టిప్రక్రియా స్తంభీభూత పరవాహినీ లోలుండై యున్న యా మహోగ్ర విగ్రహోగ్రుండైనట్టి మాటోపంబున శాత్రవోద్ఘాటన పాటవంబు బ్రకటించు తఱి నా కాంపంపిలిచి యుంపెంగల గండుమగం డెవ్వఁడు—' అనిన పాప య్యశ్లోటనే "కుమారాననరాజా పంపిన భటుల చేవ మలదాల్చి విజయ రాముని భటులను వంచి ...నికేగద" ('చేవ ములదాల్చి — ...నికేగద' ఇట్టి విభక్తిదోషము లెన్నని చూపింతుము!) అను హీనమగు పలుకుల బలికిం చుటయే గాక విజయరాముని జంపుచున్న పు...సంగూడ,

గీ. "ఆంధ్రపాపయ్య ... ... దలచి వచ్చె
దొంగయై నీదు జీవంబు దొంగిలింప."

అని పలికినట్లు చిలవిప్పించెదకదా పాపయ్య శౌర్య ధైర్య పరాక్ర మాదులకట్టు, 'దొంగయై' అని పలికించుట హా! తారతమ్యమే నా! ఇంతవఱకు నా కాలుడు ... గారి పాత్రపోషణము మంచివరుస గలదని సమర్థించ గలరో తెలియఁజేయుదురా!

## ఎనిమిదవ ప్రకరణము.

ప్రభాత కాలము సమాగతమై శారద రాత్రి తారకా మైత్రీ కృతులు నిర్మలాకాశంబులోనే స్వచ్ఛమై ఆనందము నీయు చుండెను. సమీరకుమారుడు మందమందముగా వీచి పరి మళ కుసుమరాజంబుల సౌగంధంబును నిర్మల వాయు ప్రవాహ నదీ జల శీతలతను జేర్చుకొని మెల్లమెల్లగ విహరించు చుండెను. జాతీయ శకుంతములెల్ల సమ్మోదముగా మంజుల కలకలధ్వనుల నొనరించుచుండెను. సత్పురుషులు కొన్నిమాత్రము అంబరతల మున లేచి తేజోహీనత గాంచి లజ్జించి తామును కొండ రేసి యనుసరింపకుండుట ధర్మహానియని యూహించి యతనిని అను సరించుచున్నవో యన [illegible] చనుచుండెను. ఇట్టి ప్రశాంతి ప్రత్యూషంబున నొక స్థూలకాయుడగు యువకుడొక్క డతివేగంబున జయపురమునుండి దుర్గమారణ్యమునబడి పోవు చుండెను. హృదయాహ్లాదంబగు నా ప్రాతఃకాలము గాని, విహంగముల కలకలధ్వనులు గాని కమ్మతెమ్మెరలం గలుగు మనోహర పరిమళంబును గాని యాయువకుని యుపశ్య [illegible] మున నుండు మనసు రంజిల్ల జేయుట లేదు. ఇటునటునయిన జూడకుండ అతి వడిగా గమనము సాగించుచుండెను మధ్యమధ్య గమనాయాసంబును వెల్లడించు దీర్ఘనిశ్వాసముల విడచుచు [illegible] మారుతుని [illegible] బును [illegible] మ్ముదురహి

తపలగు కుంతలంబులను కరంబులచే జక్క జేయుచు మీనంబుల వలె చేయుచు వదనంబును భుజభాగంబున వ్రేలాడు నుత్తరీయంబు సుభ్రపరచుచు రెండుగంటలు ప్రయాణము సల్పెను. అతడింకను గమ్యస్థానమునకు మూడి ప్రయాణము సల్పుచుండెను. దిక్కులెల్ల పూర్తిగ తెల్లవారెను. మన పాంధుడొక భయంకరారణ్యమున ప్రయాణము సల్పుచుండెను, అవిపినము తపల్లిబిల్లిగ పల్లుకొనిన తరులతామయంబై బొమ్మచెముడు మొదలగు కంటక వల్లవాస్థానమై పున్నాగ యడవిమల్లి సంపెగ యాదిగాగల పరిమళవనోహారంబై పెను పొదలు దుబ్బులు ఘోర భుజంగములు మొదలగువాటి కావాసమై పరిచితులకుదక్క తదితరులకు దగ్గమమార్గమై యుండెను. మన బాటసారి పూర్వపరిచయము లేకనే నడచుచు మనంబున నిట్లు దుఃఖించుచుండెను.

ఎంతదూరమున్నది! పాపము! వారలీ నిశీధమున నీస్థలమున ప్రయాణము చేయుటకెంత కష్టించిరో కదా! నేజల్లిన మత్తు మందువలన నామెకేమయిన నపాయము జరిగెనేమో! జరిగనిచ్చో. కాగల కార్యము గంధర్వులే చేసెదరన్నట్లు అనుకొనిన కార్య మవశ్యమే జరుగును. అట్లయిన నాయభిలాష యంతయు వ్యర్థము కావలసినదేనా! అటులేల జరుగును? అహో! ఇంతి మాత్రము ప్రాణాపాయకరంబుగ నుండదు. మూడుగంటల కాలము మాత్రము జ్ఞానహీనయై యుండవలెను. అంతియేకాని ప్రమాదమేమియు జరిగియుండగూడదు. ఆయుపాయ మెంత అనుకూలముగను, అతి సుఖకరముగను, అపవాద రహితముగను నెరవేరినది! కార్యనిపుణత్వమని యిటులుండవలయును. పాపము! మద్దేశ్వరుని జూచిన జాలి యగుచున్నది. అకార్య

పుత్రికకై మిగుల బాధపడుచున్నవాడు. ఏమి చేయగలడు! మోహజాలంబున జిక్కినయందుకు మా కృత్యంబు లెటుల దెలియును! రజని వచనము సత్యమనియే నమ్మి యామెను వెదకించెదనని యామెను నూరడించుచున్నాను. అబ్బా! యెంత వడదిరను తిరుగుచున్నాను! బాలభానుం డుదయాద్రి నుదయించి ప్రవర్ధమానుం డగుచున్నాడు. అని యుండగ మనుడగుచు యిరుదెసల నవలోకించి తన కనతిదూరమున వరుసగ నొక ఘర్లాంగు దూరము వ్యాపించిన వెదురు పొదంగాంచి యుత్సాహవదనుడై యిదియే యావాహకులు చెప్పిన గురుతుకదా! దీనికావల దెస సన్నగ జీరియున్న సందునగల పొదలో వేధియుండుమని చెప్పిరి. అదియే యానందము యుండును. అని దట్టముగ తరులతా నిబిడీకృతమగు గొందెవైపు దృష్టి నిగుడించెను. ఆనిర్మానుషారణ్యంబున నావృక్షముల మరుగుననుండి నలుగురు వికృతాకారులగు మోటుమనుష్యులు యా పాంధునిపై వరుదెంచుచుండిరి. వారిని గాంచినంతనే మన పాంధునకు ఉత్సాహము ద్విగుణీకృతమై అబ్బా! ఎంతదూరము గొనివచ్చితిరిరా! నడవజాలక నా ప్రాణములు విసిగిపోయినవి.

అని పలుక వారు,

"బాబూ! కార్యానుకూలంబున కీస్థలమునువ్వుగ నుండుటచే నింతదూరము గొనివచ్చితిమి. దీని కనతిదూరంబున నెల యేరొకటి ప్రవహించుచున్నది. బాబూ! మాకష్టములాలోచించి మమ్ము రక్షించెదరో!

అనినంత వారలిట్టుల మాటలాడుకొనిరి—

యువ—మీకా విషయమున ననుమాన మెంతమాత్రము వలదు. కాని యీరహస్యము మనకుదక్క అన్యులకు దెలసిన ప్రాణములుండుట దుర్ఘటమని వెల్లడించకొనుచు మీవిషయంబున నాకు కొంచెము భయముగనున్నది.

వాహ—బాబూ! యేమిమాట సెలవిచ్చినారు! నాలుకలు వెయ్యి తునుకలు గావించినను మాతల ముక్కముక్కలుగ జేసినను మా దేహములు నిలువుగ జీలచినను యీరహస్యము వెల్లగయిన సెప్పము. బాబూ! మా యాలుబిడ్డలతోను నమ్మకము నందేగి మెంత మాత్రం లేదు.

యువ—వెంకా! ఆబాల యేలాగునిచ్చిరా!

వెంక—నిత్యం బాబు గాప్పాడే. లేదివాళ. ఇదేంటి మనవా కేరీ! అని యిక యేమేమో అడిగినారుగాని మేమా మాట యేమి మాటాడక యిలాగ వస్తున్నాము మీ దిక్కని బట్టా బాబూ

యువ—సరియే. ఆ వారిని గొనిరండు. అందుండు సిద్ధమేమి చేసితిరి

వెం—ఆయమ్మ నెగడండానే తీసి ఆమె కేమనుగ నున్న రెల్లుగడ్డిలో దాచినాము

యువ—అటులయిన నా సవారిని గొనిరండు

అనినప్పోడచే యూ దుష్టాగ్నశిల్పులను అచటికి నవారిని
గొనివచ్చిరి. అప్పుడా యువకుడు వారినిజూచి.

ఓహో బాలురా! మీరు నేను గ్రామాధికారికి సూచిని రూ
వ్యంబుల చొప్పున నిచ్చుచున్నాడనుగదా. మీకు చెప్పినదా
నికంటె రెట్టింపు అధికముగ నిచ్చుచున్నాను. ఇంకను నేనును
వనరకలదేని తెలుపుడు. మోమోటమున జంకకుడు!

అని యాదరపూర్వకముగ నడుగుచు నెల్లరకును సొ
మ్మొసంగెను దానికి బాలపరిమితానందులై యెల్లరేక
గ్రీవముగ బాబూ! అతి అనుకూలంగా మాకు మరేమి.
అక్కరలేదు మీయొక్క ప్రభువులకు మేము చెప్పవలయునా
బాబూ! అని పలికెను

అప్పుడా యువకుడు

కాను మీరు సంతోషించుటయే నాకు కావలయు
ను. మీ కట్టి బీదలకిచ్చుటయే యిచ్చుట. పాపము! మీకు
తడవయిన పోయిరండు. అతి జాగరూకతతో నీరహస్యమును
గాపాడవలయును సుడీ!

వెంక—బాబూ! మాకింతగా జెప్పనక్కరలేదు. బాబూ రహ
స్యము వెలిబరచిన మాకు మాత్రము దండన రాదా!
మీకా సందేహము వలదు మాకు సెలవు దయ
చేయుండు.

యువ—మంచిది పోయిరండు.

అనినంతోడనే యా మోటుం బశువులకు వనాటులు
యానతికి నమస్కరించి నహారిని మోసుకొని వెడలిపోయిరి.
సరాఘమూడయిన యా నరుడు నరసింహుడనియు, నా బాలి
క సరళ యనియు గుర్తింపుడు. వారు దృష్టిపథమునుండి దాటు
వరకును అటునాగి తనవాత కుంతలంబుల సరిజేసుకొని, వీనా
ముల వంకలుగ ద్రిప్పుచు సుందరమనంబున గమ్యస్థానమును జేరి
నా హితులు చెప్పిన తెల్లుగడ్డపై చంద్రోదయము వెంకటాసీనుండా
యెను ఆతని కెదుట సాక్షాత్కరించిన జగన్మోహినీ విగ్రహం
బును బోలె నొక బాలికామణి తనయూబంబునూ తగాగొని
నిలిచియుండెను ఆ దుర్మార్గుడు పవిత్రా మత జ్ఞానశూన్యుడ
యి అపరిమిత మోహావేశ పరవశ్యుడై పాపపూరిత నేత్రం
బుల తదేకదృష్టిగా నాసుందరిని గాంచుచుండెను. ఆ దుర్మా
ర్గుని గాంచియూ సుందరీమణి నాడు తప్పి కేసరి గుహా జొచ్చి
న హరిణము చందంబున భీతచిత్తయై దమయంతీ యాదిగాగల
నారీమణుల చరిత్రంబులు స్మరించి వారాశ్రయించిన ధైర్యల
క్ష్మిని యాశ్రయించి రమేశుని స్మరింపుచు అచంచలయై పూ
ర్వస్థలంబుననే గంభీరయై నిలచియుండెను. ఈ పురుషాధముం
డొక్కింత తడవునకు బాహ్యజ్ఞానుడై శృంగారాది హావచేష్టితం
బు లవెలిబరచుచు నామెను జూచి,

సరళా! నిన్నా వృద్ధుని బారిపడకుండ విశ్వప్రయత్నంబు
న రక్షించితిని. కావున నాకేమి బహుమాన మొసంగెదవో
నీదయ యెట్లులున్నదో నేనెరుంగను పాలముంచినను నీట

ముంచినను నాభాగ్యమంతయు నీ యాధీనమై యున్నది

అని బలుకు;

సరళ—సోదరా! నీ యపరిమిత బంధుజనానురాగంబున కెంతయు సంతసించితిని నిర్భాగ్యనగు నేను నీకేమి పారితోషిక మియ్యగలను? నా మనఃపూర్వక వందనంబుల నర్పించెద వీని గైకొని నీకేదయిన దురభిప్రాయము న్నయెడల దాని నంతరింప జేసుకొని నన్ను మన్ననతో జూడుము.

వర—సుందరీ! నీవందనంబుల కెంతయు సంతసించెద. ననుగాంచితివా! అపరిమితాముల్య దాయనివయిన నీవు నిర్భాగ్యవని బలికెదవేల? సోదరనామ సూచకంబులగు సంబోధనలు మనయట్టి యౌవనులకు జెల్లునా! కావున మనోహరా! యని పిలచిన సంతసించెదను

సరళ—హా దైవమా! బాంధవహీన నాశ్యల్యాక్ష నాయుక్తి యనాథస్త్రీని ఒంటరిగ నిల్పి యిట్లుభాషింపవచ్చునా! సోదరా! నీకిది తగదు. నిర్భాగ్యనగు నేనిట్లమూల్య పంతురాల నగుదును! నన్నిట్టి కాననంబున కిందులకే కొనివచ్చితివా? బాంధవద్రోహ మొనర్పుట పాడియౌనా! నాయుదు దయయుండి. నీదాని నీ కేగుదు నాగతి మరి

వచ్చి నేడొకయెడ నన్నా రాక్షసవివాహమునుండి రక్షించి
నందుల కెంతయు గృతజ్ఞుడను నిపటు పాప భావంబును
నామెన బూనకుము మాత్ర సమానయగు రజనీదేవి
నీకెటుల యగునో యటులనే నేనుగూడ నగుదును
గావున నింక నయిన నీహృదయాగ్రతిని విడచి సోదరి
నవదగు వాత్సల్యమున నన్ను గాపాడిన నంత కీంచెదను

సర—చెలీ, నిన్నింటికి నీయరణ్యమధ్యమున విడిచి పోవు-
నంతటి నీచుడ ననుకొంటివా? స్వలాభాపేక్షతోనే నే
నా వివాహమును దప్పించితిని గాని వేరుకాదు కావు
న నింక జాగుచేయక నాహృదయ చక్రమును నశి
ంపజేయ నెంచుము కాదేని బలిమినినను నాయా
స్థితమును నెరవేర్చుకొనక మానను నిహా— రణము
కాలహరణము జేయుట కిచ్చగింపక సమ్మతి జూపినచో
నెందెనిందాయి సుఖంబుగ నుందము

రజ—కటకటా! బెబ్బులివాత దప్పించుకొని కేసరికింజిక్కు-
కురంగము చందము నయితిని దైవమా! ఎన్ని యాపద
ల పాలిం జేసితివి! పరధన పరస్త్రీల నాసించుట
పక్షపాతకము సోదరి యాజ్ఞయంచిపి నన్ను హత్యచే
యుము నంటివి కదా. దీని యర్థమేమి

సర—ఔరా! పరస్త్రీని అని యంటివి నీయట్టి కాముని వ

తినయిన వాఁగ్రహించినగదా పరభామిని యగును! లే
కున్నచో నీవనినటు లెటులగుదువు! అదికాక నిన్ను
హత్యచేయుమను సోదరియాజ్ఞ నవునంచియే నిన్నిటు
గానివచ్చితిని కావించిన జాడయిదిగో యీచంద్రహా
సము ఇంకనయిన నావాక్యంబుల నమ్మి నాకోర్కెదీర్చె
దన్న నిరాయుధునను లేదేని నీమానము జారగొ
నుటయేగాక నిన్నిపుడె యముని యింటికి నతిథిగా నొ
నరించెద నీవిపుడు నామాటలాలించి యీనిర్మానుష్య
ప్రదేశమున యీ లతాకుంజవనమందాయంబుల నడుమ
నా యంకతలమున జేరి నాపై శరప్రయోగ మొనర్చు
చున్న కుసుమబాణుని మదమడంచుము

అని పలుకుచు మదనునికి లోగియుండిన వాడగుట
చే నించుక ముందుకు జరిగి యామె చీరచెంగు బట్టబోవ బో
యెను గాని తటాలున యా సద్గుణవతి యా స్థలము నుండి
యించుక దూరమ్మున నున్న మరియొక తరువు నాశ్రయించి కను
గొలంకుల నశ్రుజలంబులు రాల్చుచు,

వనజ—సోదరా! నీపై వలపు నిలుపన నేను పరస్త్రీ నగుదు
ను బాలికనైనను యువతినైనన ప్రేమించినగదా పతికి నే
ను సౌభాగ్యవతినగుట! లేనియెడల తలగడక్రింద త్రాచు
వలె నన్నెదుర్చువారలు భీతావహులై యపకీర్తి కా


పాలకులు గదా! సోదరా! సంసారమసారము శరీరము నీటిబుడగ వంటిది భోగములశాశ్వతములు ఎందరు కామాంధులై కులక్షయమును బొంది నాశనమైరో కొంచెము ఆలోచింపుము ద్రౌపదిని నవమానించి యే కదా కీచకుడు దగ్ధమొందెను! దమయంతిని గోరెడు కిరాతకుని గతి నీవెఱుంగనిది కాదుకదా! సీతాదేవి నాశించి రావణు డేమి మూటగట్టుకొనియెను! సోదరా! సర్వేశ్వరుని జాయమాన కటాక్షమున నొసగబడు జ్ఞానమున నుండు నీమానవరూపమును విషయేచ్ఛాలోలనముచే వ్యభిచారమున నిలుపజూచుట న్యాయమగునా! దోషపూరితములు కాంతాపరధనమ్ములు అట్టివాటి కాశించుట దవాగ్నిజ్వాలల కరంబున గైకొనజూచుటయే యగును సోదరా! నామాట లాలింపుము నీ ద్రోహతలంపును పరమాత్ముని నామచింతనమున దూరముగ జేసికొనుము పాపములను జేయుట మానవనైజమైనను విజ్ఞానప్రభావంబున సూర్యప్రకాశమున కంతరించు అంధకారము భంగి నైజగుణములు నశించును తను తెలియనప్పుడాయల బోధనాలించిన శ్రేయస్కరము.

సోదరా! నావిన్నపమాలకించి నామానము రక్షింపు

పద్మ!—గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించు విధంబున నీవా నాకు బుద్ధి చెప్ప వృద్ధురాలివి నిన్నడిగిన వారికి నీజ్ఞానబోధ గావింపుము.

[సశేషము]

# శ్రీ కృష్ణ దండకము.



కవిసార్వభౌమ
శ్రీ కూచిమంచి-తిమ్మకవి
ప్రణీతము.

ఆంధ్రలక్ష్మీ ముద్రాశాల
బరంపురం

1924

——()o()——

ఈదండకము పైగ్రంథములను రచించిన కవిసార్వభౌముఁడగు శ్రీ కూచిమంచి తిమ్మకవిచే రచింపబడినది.

దండకరచనకాలము - ఈకవి క్రీ॥శ॥ 1690 మొదలు 1757 వరకును జీవించి పెక్కు గ్రంథములను రచించినట్లూహింపబడియున్నది. అందులో మొదటి గ్రంథమగు రుక్మిణీ పరిణయమును ఈకవి తన యిరువదియవయేట రచియించినట్లూహింపబడియున్నది. ఆరంభదశలోనే యీ దండకమును రచియించెనో లేక కొన్ని గ్రంథములు రచించిన పిమ్మటనే రచించెనో ఆలోచింపవలసి యున్నది. ఈ దండకమున పండితులు గూడ తెలుసుకొన వలసిన విషయములుచే నిండియుండుటచేతను తన కడపటి గ్రంథమగు శివలీలావిలాసమున తాను రచించిన గ్రంథనామములను వరుసగా జెప్పుచు చివరను తానొక రతిక దండక సత్కృతుల గూర్చినట్లు తెలుపబడియుండుటచేతను కవిత్వము మిగుల నిర్దుష్టముగ నుండుటవలనను- ఈదండకము శివలీలావిలాసమును రచించిన పిమ్మటనే రచించెనేమో అని యూహించుటకును గూడ వీలు గలుగుచున్నది.

ఇతనికి మొదటినుండియు శృంగారకావ్యరచనయందు విశేషాభిలాష గలిగియుండుటచే శృంగారరస ప్రధానమగు భాగవత దశమస్కంధము లోని రాసక్రీడా వర్ణనాదుల నాధారము చేసుకొని తానీ కృష్ణదండకమును రచించెను. భక్తురాండ్రగు గోపికల తన్మయత్వము కృష్ణుని కౌశల్యము మొదలగున భాగవతాంతర్గత భాగములే వర్ణింపబడినవి.

ఈ దండకమున కొన్ని సంధి దోషములు మాత్రము గన్పట్టుచున్నవి. మాకలభించిన ప్రాతప్రతి దక్క వేరొండు ప్రస్తుతము లభించనందున లేఖక ప్రమాద జనితాది దోషములు మాత్రమే సవరించి మిగిలిన భాగమంతయు నున్నది యున్నట్లుగానే ప్రచురింప వలసిన వారమైతిమి

పూర్వవిశ్రుతమును యింతవరకు నముద్రితమును నగు నీ దండకము పండితుల దృష్టుల నాకర్షించి తిమ్మనాఖ్యుని కీర్తి నినుమడించుగాక ॥క॥శ్రీ

మయూరేంద్ర పింఛావతంసున్ హితవ్యూహ చిత్రాబ్జ హం
సున్ పరిఫుల్లారుణాంభోజ నీకాశ పాదద్వయాభ్యాస శింజన్న
టన్మంజు మంజీర జాలున్ సువర్ణాభ చేలున్ సుధాధార బిం
బాధరున్ శ్రీధరున్ కుందబృందోప మానస్య దంతావళీ భాస
మానున్ ఘనోల్లాస లీలానిధానున్ మహోజ్జ్వలత్తార హారున్
జగన్మోహనాకారు నాగోపలోలున్ విలోకించి పంచాశుగక్రీడ
లర్థింప నయ్యింతులన్ కంతు పూబంతులన్ మందయానక్రియా
లజ్జితోన్మత్త దిగ్దంతులన్ జూచి మీరు న్భయంబింతయున్ లేక
లోకంబులున్నట్టి నాకంబులు స్కందశూకంబులున్ బుండరీకం
బులు స్తండభేరుండ సింహేంద్ర భల్లూక వాహార్యనేకంబులున్
భీకరాకారము ల్మీర బేకామ్యగంబుల్ మహా పన్నగంబుల్ న
గంబుల్ ఖగంబుల్ దిగన్నింగగా జాలి వర్తించు నిశ్శాటవలో
జొత్తురా! జూచి యొవ్వారును న్మెత్తురా! తెత్తురా మంచి
యుల్లాంద్రలో సాటి కిల్గింతలకా భర్తలకా భ్రాతలకా మాత
లకా పుత్రుల న్మిత్రులన్ డించి యేభూములన్ భామలీ బాము
లన్ గూములన్ గీములన్ నిల్వకే నీమముల్ధక్కి యాకాము చే
జిక్కి యుద్దాములై బొక్కి సంసారముల్ దూరముల్ జేసి యొ
య్యారముల్ మీరగా జోటులై కేరి సంచారముల్ జేతురా ప
తరిన్నితివో జూతురా లెస్సబాగాయె తే మీవికారంబు తెన్నె
వరికారంబులై తోచె లోకంబులో కంబుకంఠుల్ మిమున్ జూ
చి భాషింతురా చేరి భూషింతురా చాల రోషించి దూషిం
తురీ దుష్టమార్గంబు మీకేమియున్ జీవనంబా ధనంబా ఘనం
బా శనంబా వనంబా జనంబాత్మ సెంచంగ పెంపెల్ల గుంచంగ

నుత్కృష్ట శిష్టవ్రతాచారమెల్లన్ విసర్జించితురా నద్దు యీబుద్ధు లీసుద్దులింకేల యే సుద్దులన్నాని నానల్ మదిన్నాని వేవేగ మీయిండ్లకున్ జేరి మీ నాథులన్ బ్రోధలై గూడి క్రీడించరో యన్న—

అక్రాంత లత్యంత చింతాభర క్రాంతలై కంతు సంతాప దావానలాభీల కీలానమేతంబులై తాక నిట్టూర్పు గల్ తెమ్మెరల్ సోకి శోణాధరోష్ఠ ప్రవాళంబు లెంతేనియున్ వాడ ఫాల ప్రదేశంబులందిడ్డ కస్తూరికా పంకముల్ స్వేదతో యాభిషిక్తంబులై జారి పై గ్రమ్మి నిద్దంపు లేచెక్కుటద్దంబు లాక్రాంత శోభావిహీనంబులై యొప్ప దట్టంపు క్రొవ్వేడి కన్నీరు జారన్ వయిన్నారి యుత్తుంగ వక్షోజ గుచ్ఛంబులున్ గందమందరంబుగా గద్గదాలాపముల్ మీర నోచెల్ల! యీకల్లరిన్ నమ్మి యీ మొల్లమా నెల్ల గేహంబుల న్నెల్లకే యల్ల జాబిల్లి యల్లుండు తానుల్లముల్ తల్లడిల్లంగ నుత్ఫుల్ల కంకేళి భల్లంబులన్ బెల్లుగా నేయ నక్కాళచేజిక్కి చక్కన్ మదిన్ జొక్కి యుక్కానకున్ ద్రొక్కితే నక్కటా! మక్కువన్ జూచుటల్ మాని వీడిక్కడన్ జిక్కులన్ బెట్టుచో గుట్టుకో రట్టుకో కాక యీ పట్టుగా గట్టిగా నున్న నింకెట్టుగా నోర్వగా శక్యమే!—

అక్కరో! వీడు ముందెక్కడన్ జూచినన్ మ్రొక్కుచు న్దక్కుచున్ నన్నలన్ సైగలన్ సారెకున్ గోరికన్ వేడునే—

నేడు నేజేరి ప్రార్థించితే నింతయున్ మంచిమాటాడడే చూడడే కల్కి మోహించితే పూరుషుండెందునున్ జాఁకగా ఖ్యాచు నన్మాటయే నిక్కమయ్యెన్ గదే!—

ఔ! భళా! వింటె! వాల్గంటి! వీడెంత గయ్యాళియో!
మొన్న నొక్కింటిలో నొంటియు న్నిద్దురం జెంద తా నద్దిరిన్
జేరి కెమ్మోవి ముద్దాడెనే! చంటిపై ముంటిచే గంటి యంటిం
చెనే! అత్త మేల్కాన్నచో నొంటిగా కేమి బర్వెత్తెనే అట్టి
ఖల్ దిట్ట నేడిట్టుగా బల్కితే నెట్టుగా నెమ్మదిన్ నమ్మగా
వచ్చునే!

కొమ్మరో! నిన్న పాలమ్మకో రాగ యీ దిమ్మ
కే చేరి దానిమ్మ పెన్బళ్లు తా నిమ్మటంచున్ వడిన్ బూని పా
లిండ్లు చేబట్టెనే!—

చెప్ప సిగ్గయ్యెడిన్ గాని తా గాసి చందంబు
తెన్నెనియున్ జేసెనే! వీనికాబుద్ధి నేడేటికిన్ గల్గదే! చేడెరో!
చూడు నీతోడు సత్యంబుగా పల్కెదన్ జిల్క పట్టంబొగిన్
షిప్పి గోష్ప ప్రదేశంబులోనన్ జలంబాడగా వీడు పెన్గోడ దా
జిగ్గునన్ దాటి వేవచ్చి యిట్టట్టునున్ దర్లగా నియ్యకే కౌగిటన్
బట్టెనే! పట్టి మీవారికిన్ జెప్పవద్దంచు నాపట్టిపై పట్టునున్
బెట్టెనే! వీనికీవేళ నీధర్మశాస్త్రంబు లెవ్వారు బోధించిరే!—

జాల! యీ నాటిభూతంబె మేమొక్కనా దేవుతో గ
ట్టుపై పుట్టముల్ బెట్టి తోయంబు లందోల లాడంగ నవ్వేరి
చీరల్ వడింగొంచు బర్వెట్టి చెట్టెక్కి మేమేక్రియన్ (మొక్కిన
జక్కగైగోక మీ కోక లిప్పింతు నిచ్చోటికిన జేతి హస్తాబ్జముల్
సాచి యాచింపుడంచున్ గడున్నిక్క గాపించి సిగ్గెల్ల దూలించె
నే! వీడు నేడెంత నిష్టాపరుం డయ్యెనే!

అంచు మర్త్యంబు లొండొర్లతో బల్కరిట్లంచు—

ఓ దేవ! నీ పాదముల్ గొల్వ నూహించి మోహించి యీ ఘోర కాంతారవీథిన్ బ్రవేశించి ప్రార్థించు మమ్మింతయున్ జుల్కగా జూచి వాదింప నీకేల— నీకేల మమ్మంటి పూవింటి బల్దంటచే జిక్కగానీక నీకౌగిటన్ గూర్పుమా—కోర్కెలీడేర్పుమా—సారవాగ్వృష్టి ధారావళిన్ పంచబాణాగ్ని చల్లార్పుమా—పల్లవోష్ఠామృతంబిచ్చి కందర్ప తాప జ్వరంబెల్ల బోకార్చుమా—హాస చంద్రాతపస్ఫూర్తిచే మన్మథధ్వాంతమెల్లన్ని వారింపుమా—మమ్ము వారించనేలా యిదే నీకు చాలా మదింగలు మేలా కదున్ గోలలన్ తమ్మి వాల్కలన్ దూలగా జేసి పోవోలునే నీకుమా యింక నిన్బాసి మాయిండ్లకున్ జేరగానేర మాత్మేశులన్ గూడగానొల్ల మొక్షైన మందాకినీజాత సంజాత రూపార విందస్థమారంద పూరా నిశానంద రాజన్మిళిందంబు నింబావనీజంబు లాసించునే—మాన సాఖ్యా సముస్ఫార కాసార కల్లోల మాలాసముల్లాస లీలా విలోన్మరాళం బరాళోప కూపంబు లీక్షించునే—భూరి ధారాధరవ్రాత జాతాంబుధారా విహారంబులన్ చేయు సారంగ ముఖ్యాంగి నిస్సార నీహారముల్ గోరునే—కల్పభూరుట్ఫలానేక మాధుర్య సారాతి సౌరభ్య సమ్మోదిమై చొక్క కీరంబు ఖర్జూరబీజంబుపై జేరునే—నీవయిన్నిల్పు చిత్తంబు దానన్యలీన్ద్రేకియన్ జేరు నిట్టూరకే మాటలన్ పందిరుల్ వెట్టి కుద్దింపగానేల—నీ పాణిపద్మంబుచే మాశిరోజాతరోలంబజాలంబులున్ శ్రీ ముఖోల్లాన హాసేందు చంద్రాతపప్రౌఢిచే దృక్చకోరంబులన్

నీ సుధామాధురీ రమ్య వాగ్వృష్టిచే మానసశ్చాతక శ్రేణు
లన్ నీపరీరంభ సంభోగ కేళీ దినారంభ కాలంబుచే నీనవక్షో
జ కోకంబులన్ సంతసంబందగా జేసి మమ్మేలుమా మేలు
మాటాడుమా చూడు నీ మానసం బెంతయున్ గట్టిదై
యుండె గాకింతయున్ జూచితే వట్టి రాయున్ జిగుర్చెట్టునా!

అంచు, నొక్కర్తె లేనవ్వుచే పొన్నమానున్,
సరోజాక్షి యొక్కర్తె పాదోక్షులన్ గోగుమానున్,
వరారోహ యొక్కర్తు బల్ కౌగిటన్ బట్టి గోరింటనున్,
లేమ యొక్కర్తు నిట్టూర్పుచే వావిలిన్,
భామ యొక్కర్తు గండూష మద్యంబుచే కేసరంబున్,
శశాంకాస్య యొక్కర్తు చేవంటి వే మామిడిన్,
శ్యామ యొక్కర్తు వాల్ జూపులన్ బ్రొప్పి శ్రీమద్రుమంబున్
సువర్ణాంగి యొక్కర్తు పక్షేంద్ర సంపత్తిచే జంప
కంబున్—
లతాతన్వి యొక్కర్తు ప్రేమా విహారంబుచే ప్రేం
కణంబున్—
సుబాలాప యొక్కర్తు పాదంబులన్ దన్ని కంకే
ళినిన్—
బూయగా జేయ నజ్జాణ యత్యంత కౌతూహల
స్వాంతుడై వారలన్ బ్రేమ నీక్షించి—

నిక్కంబుగా మీ కుచగ్రీవ రోమావళీ యానముల్
మీరి కోకంబులన్ కంబులన్ దండ శూకంబులన్ మానసౌ
కంబులన్ మీ ముఖాలాప దృగ్మంద హాసద్యుతుల్ తమ్ము
లన్ గీరపోతమ్ములన్ కల్వ ముత్తెమ్ములన్ చంద్రకాంతమ్ము

తన్ మీఱు సుజంఘావళీ వేణికా మధ్యమంబుల్ నితంబంబుల౯ వార్ధి భంగంబులన్ మత్త భృంగంబులన్ దిన్ని సింగంబులన్ బాహుజశ్రేణి దంతాక్షరంబుల్ మృణాళంబులన్ మేటి శైలంబులన్ కుందజాలంబులన్ నక్షత్రవాళంబులన్ గేరు మీఱు యువావుల్ రంభలే! రూపులన్ రంభలే! కాంతితోద్యత్స్ఫూర్తి రంభలే! కన్నెలా దెన్నడున్ మున్ను గన్గొన్న చందంబుగా దెన్న పిన్నాళ్ళైన కొప్పు కొమ్మలో పువ్వు లేగొమ్మలో జాళువా బొమ్మలో కాక లోకాకలంక స్వరూపంబులన్ మీర నీ కేళి గర్భంబు మిమ్మిమ్ముతో నిట్లు నిర్మించెనో—

అంచు వర్ణించి యన్వేళ వామాక్షులన్ కామశాస్త్ర ప్రకారంబుగా వారి గామోపభోగంబులన్ దేల్చి యా రామలున్ దానునున్ గూడి యారామ కేళీవిహారంబు గావింపుచో,

ఇంతిరో! నీవు జేమంతులున్ మొల్లలున్—నీవు వాసంతులున్ జాజులున్—నీవు గోజంగలున్ జొన్నలున్—నీవు నేవంగులున్ కల్వలున్—నీవు గోరింటలున్ దమ్ములున్ దెమ్ము పారిజాత బూక్రాంత మంచునదేన్—

కొమ్మరో! కొమ్మ నీకందముల్ కుంభముల్ గందముల్ కొందమబ్బించు నేగారికున్—

బాలరో! బాలమున్నాగముల్ భోగముల్ రాగముల్ మాన్పు నా వేగ నవ్వారికిన్—

చేడెరో! చూడ్కి కేళీ వారముల్ పారముల్ దూరముల్ గావె మందారముల్ గోరితే—

కాంతరో! చెంత బంధూకముల్ హైమముల్ లోకముల్ మెచ్చు నీ తేట దా దాల్చితే—

జాబిరో! మేటి యుద్యానముల్ హీనముల్ సూప ములే లేవి యెంతైన నిక్కానలో—

ఓనుదో! వేమరున్ నీవముల్ పావముల్ తాపముల్ బాపగా నోపునే—

అంచు భాషించుచున్,

ఒక్క పూబోడి తా మల్లికల్ దోసిటన్ బట్టి,

ఓకమ్మ! నీ మల్లికల్ ద్రుంచితే మంకెనల్ గాగ నేలంటి యాశ్చర్యమో! యన్న—

ఓచెల్ల! వేగందె నీ పాణి పంకేజ రాగంబుచే మల్లికల్ రక్తవర్ణంబులై తోచె సంచెంపరున్ గూడి చప్పట్లు వేసవ్వుచో బాము వంచెన్—

పయోజాస్య యొక్కర్తు కందర్య నాడెంపు బాణంబులౌ మల్లికల్ ద్రుంప నద్దాన్ని దావాగ్నికే కోయబోవన్ లతాగేహమందుండి ఝుంఝుమ్మటంచున్ వడిన్ పెక్కు భృంగంబు లంబారగా నద్దిరా! వారి క్రమ్మాయించె బో మాగుడంచున్ భయంబంది పర్వెత్తి ప్రాణేశ్వరున్ గౌగలించెన్—

కురంగాక్షి యొక్కర్తు కేదంగిపై చేయునన్ బారగా తోల నుద్రేక భృంగాంగనారత్న మాంత్రేశ్వరున్ గాను కెంతో విమర్శింపగా దాని నీక్షించి వేవచ్చి ప్రాణేశు కౌంగిలు కట్టెన్—

ద్విరేఫావళీవాసిత యొక్కర్తు పుష్పాదిగంధ ... గావింపుచున్ బూని పాదంబు లంకించి క్రొమ్మావి పెన్గొమ్మ ధన్మంగ ... [illegible] ... నాతి

జనుల్ గుల్కుచున్ కేళి గావింపగా క్రిందికిన్ ఝంగునన్ దాటి—

వాల్గంటి యొక్కర్తు రాజిల్కు ముత్తెంబులన్ జూచి దత్సార వాక్యంబు లెల్లన్ దిరస్కారముల్ సేయుచున్ వెక్కి రింపంగ నందొక్క లేజిల్కు యాకల్కి కెమ్మోవి బింబంబటం చున్ వెసన్ జేరి జీరన్ సఖుల్ జూచి చేతాళముల్ గొట్టుచున్ గేలి సేయంగ తా చిన్నవై యుండె—

ఇబ్బంగి సువ్వాంగి భృంగంబులన్ దోలి పూదేనియల్ గ్రోలి రాజిల్కలన్ దోలి రాగంబుచే సోలి పల్కాకు చెక్కిళ్ల పంక్తిన్ని యున్నెక్క దూరంబుగా గోకిల శ్రేణులన్నెంచి మేటౌ చిగుళ్లన్నియున్ ద్రుంచి పుష్పాళులన్ దూర్పెత్తి పూలన్నియున్ గోసి చెంగల్వ కేదారముల్ ముట్టి మల్లాకి కవ్రింపు బల్దిన్ని యల్ గ్రొబ్బి గోరాడి యశ్కానవం బంతియున్ జారగావిం పుచున్నంత నద్దేవు డంతహింతుండైన తారంతియున్ వంత లన్ జిక్కి,

ఓచాన! ప్రాణేశుడేడీ! బళా! నిన్నిటుల్లన్ముతే మోస మయ్యెన్ గదే! భామరో! వాడు నాతోడ నిందాక నిచ్చోట నే మన్మథక్రీడలన్ దేలెనే! నేవిరుల్ గోయుచుండంగ వాడెం దు వెంచేసెనో గాని భావింపనే! నాతిరో! నవ్వులామీనటన్ చెప్పుగా నయ్యెడన్ గాని యొక్కింతయున్ తాళగాజాల నమ్మా యిలాడెందములన్ దూరెనో చెప్పవే! యప్పరో! క్రొవ్విరే క్రొవ్విరుల్ గోయగా దవ్వుగా బోవుటెందెవ్వరున్ వానిపై గావు లేకుండురా! సుందరీ! మున్దు మీరందరున్ మందటన్ జెంది పూవందిరుల్ దూరగా నిందు నేవాని నిచ్చోటికిన్ దగ్గ గానీయు

కున్నట్టి నో మాయాశక్తి విస్ఫురితగా జూడగా వేడ్క యొక్క బం
గారపుం జాజుల నేర్పుల కొన్నింప నప్పిల్ల దెప్పించుచున్ బ
ల్కితే వాడ దేమౌను పాపాదట దూరి కానంగ రాడ
య్యనే చేకిరో! నాని గా కీల్ జడన్ గట్టి యిట్టిట్టి బోనియ్య
కే కౌగిట పట్టి చిక్కు కష్టిటికిన్ — క్రొన్నవల్ గోయుచున్
జాపి పోనిత్తునే — మంచిదింకేమి? వాడెప్పుడున్ డాగునో
చూడరే యంచు కాసారతీరంబులన్ మానగేహంబులన్ సందు
లన్ గొందులన్ జూచుచున్ వృక్షజాతంబులన్ జంతుజాలంబు
లన్ గాంచి యాకాంతచే తాళమా! బాణమున్ జూపు హిం
తాళమా! తాళమా! చూతమా! నీత యే తావులన్ దూరెనో
చూతమా! రమ్య జీమూతమా! క్రోధమా! మాధవున్ మా
ధవున్ చూపుమా క్రోధమా! యోవరి వ్యాఘ్రమా! పొంగి
మీ చెంగటన్ సంగతింపడ రాడేమి — నారంగమా లుంగమా
వేగ యోగక్రియన్ జూపు పున్నాగమా! పూగమా! జాల
మా వానికిన్ జాలక ద్రాలమా తాలమా సాలమా వకుమా
మీకు సప్పంక జాతాళుపై ప్లక్షమా బుక్షమా మాలతీ
వృక్షమా! దూరమా వానికిన్నిక మందారమా సారమా
టూరమా నేరమా మావరుం జూప జంబీరమా తీరమా నీర
మా యుందు గోవిందు జూపింప కుడంగనీ కందమా కుందమా
శ్రీపతిన్ జూపుమంచున్ నిను న్వేడితే — క్రోపమా మావయిన్
నీపమా మానమా స్వామితో చెల్మి యున్మానమా పింఛ
మాళిన్ గనున్ గొంటి తాపింఛమా క్రోరమ్మా మాధవున్ జూ
ప నిన్ గీరమా గంధమార్జాలమా జీవమా దేవ్రపైనిల్చి రాజ్ఞ
వమా మేచకగ్రీవమా నాకమా పానిపొందెన్న బంధూకమా క్రో

కీరా భంగమా మీకు నవ్వల్లభున్ జూపితే భృంగమా తరంగ
మా బాలసారంగమా మత్త చక్రాంగమా యంచు విభ్రాంతి
జాగ్రత్తింపుచున్ పైపైన్ స్త్రుదు మారార్తిచే గుందుచున్ — కాయు
జా! నీకు సత్త్రోయజారాతి జోడా యెగా డాయగా మా హృది
శుండు రాడాయగా శంభుడిచ్చోటు లేడా యెగా పాంథ విద్వే
షమే నీకు గూడా యెగ్గా గాద్సుతో మంతనంబెంత కీడా యెగా
కాక బ్రహ్మపరాధంబు గావింప నీకున్ వివేకం బుకింతేని
యున్ గల్గునా! చందమామాయి దే చందమందుండు నిద్రించి మి
న్నంది యానందినై కాయగా నిట్లు నీకారెమా నీకు దయ్యం
బు జోకా యెగా తిమ్మిపూబోడి కెంతో పరాకా యెగా చక్రి
ముల్ చాల నీచేలకా కాంచుగా జాజిపువ్వుల్ల నీకింత కినాక
యెగా కాక నీకున్ గురుద్రోహి కోకిల్ముద్దుదుర్ పూల్యమార్గంబు
వతీర్ల్లునా మారుతంబా మతంబెట్టి పితంబై హితంబు ఋష్యనీత
గ్నితో చెల్మి పోనా యెగా పువ్వుని నిచ్చిల్లు జేదా యెగా గంధ
ఘన్ గొండ పాదా యెగా సవిహారంబు మీదా యెగా ముగ్ధ
లందిరితనమున్ గూర్చి లేదా యెగా కాక మేతా ఫలంబుల్ వడ
న్దోషము నీకుం గృపా బుద్ధి సిద్ధించునా షట్పదంబా పుకంబా
ముదంబా మయూరంబా మరున్ సేమురున్ గూడి నీకెత్తరిన్ చిత్త
రుల్ దత్తరంబాడ నొక్కమ్మసిన్ రణమ్మందమున్ పనిన్ స్త్రో
యగా నీరవంబా యెగా కాక యుల్లప్పుడున్ శీధు పానంబు గా
వింపు నీకిక్రియన్ గ్రేలుటల్ దోసమా — కోకిలంబా బలంబా
ఘె మా నెక్కి మే నెక్కి కూయంగ నీపొంకమా యెంగటా కాక
వల్ గాకులన్ గూడి వర్తించు నీజాడ లింతేసియు న్యానునా
యుంచు కందర్ప చంద్రానిలోం సేందిరోద్యత్ప్రికా నీకమ్ముల్ బ

ఊఁకొమన్ యుగ్మళీ నిక్కమీ సైకతాగ్రంబుపై ధేను బంధం
బునన్నీకుఁ బ్రాబోధితో సామి క్రీడించెనే! చూడు నాడెం
బుగా పాణి పంకేజ ముద్రల్ వెలుంగొందె నిమ్మేటి పూ పా
న్పుపై వైభ బంధ బుచే నీకు భామామణిన్ గూడెనే—
చూడు వక్షోజ హారాగ్ర కస్తూరికా రేఖలన్నాల కాశ్మీరము
జాల నొప్పారె నీక్రొవ్వు దిప్పపై వాడు మార్జాల బంధంబు
చే నుక్కు కాంతిన్ గరంగించెనే చూడు బింబాధరాసక్త తాం
బూల రాగంబు గన్పట్టె నీసాల మూలంబునన్ వ్యాప్తనత్యాఖ్య
న్విరాజిల్లు బంధంబుచే నీకు చంద్రాస్య నుబ్బించెనే చూడు
దిమ్మిల్ల భృంగాళికా జాలముల్ పొంగుత్రై రాలె నీపుష్ప గే
హంబు చెంతన్ విజృంభించి ప్రేంకావతీ నాను బంధంబుచే
నీకు వాల్గంటి కోర్కె గెరనే చూడు పాదంబులెత్తించి వలీజం
బు టచ్చంబుగా దోచె నివ్వోటు తన్వంగికిన్ పెన్నుకల్ దువ్వి
గమ్మిన్ బంధంబిడెన్ క్రేమతో గూడి యువ్వోటు నాడెంతయు
న్నవ్వు గూర్చెడే నీపుష్పాంగన్ గ్రొవ్విగల్ గోను నివ్వేంగటన్
బలికల్ గూర్చె నివ్వోటు కర్పూర తాంబూలముల్ జేసె నా
డంచు నందంద శోధించుచున్ వాని బోర్కొంచు నోసామి నీ
పాద సంసేవ గావించు టూసించి సంసారక్లేశంబు లెల్లన్ దహ
రించి నిన్గోరి రా నట్టి ఘోరాటవిన్ ముగ్ధలంఢించి వేంచేయ
నీకు హాజయా పంచబాణుండు క్రూరాత్ముడై కేమియుఁ జా నిన్గ
గా నీవు నీయాన నీయాన నాజ్ఞంబు లీక్షింప కివేళ యొక్కింత
యున్ దాళగారాదు శోణారవిందోపమానంబులౌ నీపదంబుల్
మునంబొప్ప మాగుబ్బ పాలిండ్లపై నిల్పి రక్షింపుమా కాక నీకా
నుమువహింబులన్ గ్రాకిముల్ కొండవరిడన్ వెసన్దాగియున్నె నే

ళలో దూరి కూన్ గొప్ప కబ్బంబు మారాలంబునన్ దీరి యున్
శృంగి చేసాటి యానందించియున్ వృద్ధరూపంబు [illegible] గున్
గానలో జేరి పరిమార్చియున్ మైల ప్రట్టంబులై [illegible] నౌ
లో దూరియున్ కల్కివై కుల్కియున్ బోవగా శత్రువుల నిద్ద
హ్యాచోరునిన్ బట్టి కారిన్య వక్షోరు హాగ్రాగ్రముల్ వట్టి రో
మ్మొంతయును గృష్ణ కిట్లూరకే బోవగా నిత్తురా మొత్తమాపద్ధ
జాగేల వేవేగ మాయొద్ద గప్పట్టుమా యంచు దన్నాడు నారీమణి
శ్రేణులన్ బ్రేమతో జూచి తత్సన్నిధి న్నిల్వ—

వాని న్వీలోకించి నానా ప్రకారంబులన్ దూరి దేవా
నాథ! కంజాత పుంజంబులన్ గేరు నీ పాదముల్ హస్తపద్వం
ద్వముల్ కాసిమే కందుసంఘున్ మదిన్ గుంద నీక కారణ్య
భూమిన్ విహారంబు గావింప నెల్లోట్ల నోయంచు నొక్క
ర్తె పాదంబు లొత్తెన్ వధూరత్న మొక్కర్తె దాబన్న్యైవన్
విచె—నొక్కర్తె తేజుస్కటద్దంబులందొప్పు ఘుర్మాంబుపుల్
తుడిచె నొక్కర్తు తాసేద దీరంగ బింబాధరోష్ఠామృతంబిచ్చె
నొక్కర్తు తాంబూల మర్పించె నొక్కర్తు పన్నీరు పైజిల్కె
నొక్కర్తు కర్పూర హారావళుల్ సిచ్చె నొక్కర్తె నాదెంబు
గా వీణ వాయించె నొక్కర్తె సంగీత మంగీకృతంబౌ నటుల్
పాడె,

ఇట్లా చెలుల్ సేవగావింప నందంత బృందారకుల్ తార
కావీధి యందుండి తుభ్యమ్ నమస్కారి హస్తాయ లోకప్రశస్తా
య లక్ష్మీహృదీశాయ రమ్యప్రకాశాయ దివ్యావతారాయ
భవ్యప్రచారాయ చారుస్వరూపాయ భూరిప్రతాపాయ తు
భ్యన్నమో దేవకీసూనవే హస్తరాం హస్తమో భానవే

కాంస్య భాస్వత్క రోదార సద్వక్షసే శిక్షితాచార్య శౌర్యప్ర సిద్ధకసే సత్కలా నాద సంధాయినే భక్త చిత్తాంబుజ స్థాయినే హాయి భుక్త్వాయినే గోపకన్యా మనోహారిణే భూమిభృద్ధారిణే యుంచు దండప్రణామంబులర్పించుచున్ పుష్పవర్షంబు గుర్పించ పుచున్ దండ దండ దండ దండదణం ధాణి ధిం ధింధి మిద్ధ్వాన ముల్ మురజభేరి సమూహంబులు పొంగి వాయింపగా తైయ్య తత్తైయ్య తా తైయ్య తోం ధరకిట తోం ధెయ్య యంచున్ విజృంభించి రంభాద్య ముఖ్యాంగనల్ నృత్యముల్ సేయ గంధర్వ తెల్లన్ ప్రమోదంబుతో గీతముల్పాడ సర్వేశ యోషా సహస్రంబులన్ గూడి యుల్లాసమున్ హాసమున్ భాసిలన్ రాసకేళీవిహారంబు గావించి యావేళనన్ వారితో నిండ్లకుంజేరియా మీద దుష్టాత్ములంజంపి శిష్టావళిన్ బ్రోచుచున్ భూతలంబెల్ల బాలింపుచున్ భూరిసామ్రాజ్య భోగంబులన్ గేస కృపావతార సద్భావంబు నానేర్చు నట్లీశ్రీయన్ జెప్పి నీకున్ సమర్పించితిన్ కోర్కెలెల్లన బ్రసాదించి పాపంబు లెల్లన్ నివారించి యుండెడిచ్చుటకున్ దప్పగల్గున్నదో నొప్పగా నెంచియా దండకంబెమ్మితో వ్రాసి సన్నిత్య పాఠంబు గావించిసన్ తజ్జనశ్రేణిని నుగ్రద్దయా దృష్టినీక్షించి నీవెప్పుడున్ మమ్మురక్షించు శ్రీకృష్ణకేశా నమస్తే నమస్తే నమస్తే నమః

(సంపూర్ణము)

# ఆంధ్రలక్ష్మి

ఇది స్త్రీలయుపయోగార్థమై ప్రచురింపఁబడు మాసపత్రిక. ఇందు పూర్వసాధ్వీమణుల చరిత్రములు, విద్యావతులై పేరుఁగాంచిన నవీననారీమణుల చరిత్రములు, సుబోధకములగు చిన్ననవలలు, కథలు, నాటకములు, పాటలు మొదలగు స్త్రీలకుపయుక్తములగు పెక్కువిషయములు ప్రకటింపబడును, అయ్యవి స్త్రీవిద్యాభిమానులగు పండితులవల్లను, విదుషీమణులవల్లనున్నూ వ్రాయఁబడుచుండును

## చందా వివరములు

| | |
|---|---|
| పోషకులకు సం॥రం॥ | రు 10—0—0లు |
| సహాయులకు | 5—0—0 |
| చందాదారులకు | 2—0—0 |
| విడిపత్రిక | 0—1—0 |

## ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| నెలకు నిండుపుటకు | రు2-0-0 | సంవత్సరమునకు | 20-0-0 |
| పంక్తి 1కి | 0-2-0 | ఆరుమాసములకు | 11-0-0 |

శ్రీమతి కళ్ళేపల్లె వెంకటరమణమ్మ

పత్రికాధిపురాలు, పరవివారివీథి, బరంపురం (గంజాంజిల్లా)

Printed and Published By K. Sivaramaiah
At the Andhra Lakshmi press. Berhampore Ganjam (D

JM 050·05 Bo9
35565

# 1923 జూన్ 1923

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆది … | | 3 | 10 | 17 | 24 |
| సోమ … | | 4 | 11 | 18 | 25 |
| మంగళ … | | 5 | 12 | 19 | 26 |
| బుధ … | | 6 | 13 | 20 | 27 |
| గురు … | | 7 | 14 | 21 | 28 |
| శుక్ర … | 1 | 8 | 15 | 22 | 29 |
| శని … | 2 | 9 | 16 | 23 | 30 |